టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద ఇనుప హోర్డింగ్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న భార్గవ్ రాజు

కదిరి సీఐ వేధిస్తున్నాడంటూ..

ఫ్లెక్సీ ఇనుప హోర్డింగ్ ఎక్కిన వ్యక్తి..

మంగళగిరి క్రైమ్ జూలై 25 ఆంధ్రప్రభ : న్యాయం చేయాల్సిన పోలీసు అధికారి, అండగా నిలవాల్సిన ప్రజాప్రతినిధి కలిసి తమను వేధిస్తున్నారంటూ శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్ర ఆందోళనకు దిగారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ (తెదేపా) కేంద్ర కార్యాలయం ఎదుట ఉన్న ఫ్లెక్సీల ఇనుప అంచులపైకి ఎక్కి వారు నిరసన వ్యక్తం చేశారు. బాధితులను దేవాంగుల గౌతమి, ఆమె భర్త భార్గవ్ రాజు, వారి ఇద్దరు పిల్లలు శాలిని, మోక్షగా గుర్తించారు. కదిరిలోని తమ ఇంటి పక్కన ఉన్న స్థలం విషయంలో వివాదం నెలకొందని, ప్రత్యర్థులు తమ ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా కంచె వేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయం చేయాలని కదిరి రూరల్ సీఐ నాగేంద్రబాబును ఆశ్రయిస్తే, ఆయన ప్రత్యర్థులకు కొమ్ముకాస్తూ తమను ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని బెదిరించారని కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఒత్తిడి వల్లే సీఐ నాగేంద్రబాబు తమపై ఈ విధంగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆరోపించారు. స్థానికంగా ఎక్కడా న్యాయం జరగక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఈ కుటుంబం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని, అక్కడ తమ ఆవేదనను తెలియజేస్తూ టవర్ ఎక్కి నిరసనకు దిగింది. తమకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో తాము ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని సెల్ఫీ వీడియోల ద్వారా బాధితులు హెచ్చరించారు. ఈ ఘటనతో తెదేపా కార్యాలయ పరిసరాల్లో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకోగా, రంగంలోకి దిగిన పోలీసులు , పార్టీ నాయకులు వారికి సర్దిచెప్పారు. ఈ సమస్యపై ఖచ్చితంగా న్యాయం చేస్తామని గట్టిగా హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించి టవర్ కిందికి దిగారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలను కలిసి తమ గోడును వెళ్లబోసుకునేందుకు వారు తెదేపా ఆఫీసులోకి వెళ్లారు.

తల్లిని ముట్టబెట్టేందుకు కుట్ర..

వృద్ధురాలి ఆస్తుల కోసం హత్యాయత్నం..

ఎనిమిది మందిపై కేసు నమోదు

గుంటూరులో ఆలస్యంగా వెలుగుచూసిన వివాదం..

గుంటూరు, జులై 25 (ఆంధ్రప్రభ):

వృద్ధాప్యం, అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని కన్నతల్లి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఆమె వైద్య చికిత్సను అడ్డుకుని ప్రాణాలకు ముప్పు కలిగించేలా కుట్ర పన్నారనే ఆరోపణలతో గుంటూరులో ఓ కుటుంబ వివాదం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటనపై గుంటూరు నగరంలోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఎనిమిది మందిపై కేసు నమోదుకాగా, వృద్ధుల సంక్షేమ చట్టం-2007 కింద రెవెన్యూ అధికారుల ఎదుట కూడా పిటిషన్ దాఖలైంది.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జేకేసీ కళాశాల రోడ్డుకు సమీపంలోని తారకరామనగర్‌కు చెందిన 82 ఏళ్ల వృద్ధురాలి అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని ఆమె కుమార్తెలు, వారి కుటుంబ సభ్యులు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను తమ పేరిట మార్చించుకున్నారని ఆరోపించారు. నివాస గృహాన్ని కూడా తప్పుడు రిజిస్ట్రేషన్ ద్వారా స్వాధీనం చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.గత ఏడాది కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వృద్ధురాలిని ఆస్పత్రిలో చేర్చిన సమయంలో చికిత్సను నిలిపివేయాలని ఒత్తిడి తెచ్చారని, ప్రాణాపాయం కలిగించే ఇంజక్షన్ ఇవ్వడానికి కుట్ర పన్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనికి అంగీకరించాలని మరో కుమారుడిపై ఒత్తిడి చేసినప్పటికీ ఆయన నిరాకరించడంతో, అనంతరం వేరే ఆస్పత్రిలో చికిత్స అందించి వృద్ధురాలిని కాపాడినట్లు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైందని, వృద్ధుల సంక్షేమ చట్టం కింద కూడా పిటిషన్ దాఖలైందని చెప్పారు. విచారణలో జాప్యం జరుగుతోందంటూ బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, సంబంధిత అధికారులు చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించినట్లు పేర్కొన్నారు.అయితే, ఈ వ్యవహారంలో కొందరు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులపై ప్రభావం చూపుతూ నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేసు ప్రస్తుతం విచారణలో ఉన్నందున ఆరోపణల నిజానిజాలను అధికారులు తేల్చాల్సి ఉంది.

ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య

మాచర్ల, జూలై 24 (ఆంధ్రప్రభ)

మాచర్ల మండలం అలుగురాజుపల్లిలోని ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి వెన్నా ప్రసాద్ రెడ్డి కాలేజీ హస్టల్ గదిలో ఊరివేసుకొని శుక్రవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుడు ప్రసాద్ రెడ్డి మార్కాపురం జిల్లా, పెద్దారవీడు మండలం, భద్వీడు చర్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి. సమాచారం అందుకున్న విజయపూరీ సౌత్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోంది.

విద్యార్థి ప్రసాద్ రెడ్డి మృతదేహం

జిల్లాలో సర్ ప్రక్రియ 89.57 శాతం పూర్తి

బాపట్ల కలెక్టరేట్,జూలై 25 (ఆంధ్ర ప్రభ): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జూన్ 15, 2026 నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్నికల నమోదు ఫారాలను సేకరించి ఈఆర్‌ఓనెట్ ద్వారా డిజిటలైజేషన్ చేస్తున్నారు. జూలై 24 నాటికి జిల్లాలోని మొత్తం 10,50,605 మంది ఓటర్లకు ఎన్నికల నమోదు ఫారాలు 100 శాతం పంపిణీ చేయగా, వాటిలో 9,40,977 ఫారాలు (89.57 శాతం) డిజిటలైజేషన్ పూర్తయింది. జిల్లాలోని నియోజక వర్గాల వారీగా డిజిటలైజేషన్ పురోగతి ఇలా ఉంది. పర్చూరు నియోజక వర్గంలో అత్యధికంగా 91.21 శాతం, వేమూరులో 90.35 శాతం, బాపట్లలో 89.74 శాతం, రేపల్లెలో 88.33 శాతం, చీరాలలో 88.17 శాతం డిజిటలైజేషన్ పూర్తైంది. డిజిటలైజేషన్ సందర్భంగా జిల్లాలో 44,088 మరణించిన ఓటర్లు, 30,396 శాశ్వతంగా ఇతర ప్రాంతాల కు మారిన ఓటర్లు, 15,798 ఆచూకీ లేని ఓటర్లు గుర్తించగా, 19,291 మంది ఇప్పటికే నమోదు చేసుకున్న ఓటర్లుగా నమోదు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రకారం ముసాయిదా ఓటరు జాబితా జూలై 31, 2026న ప్రచురించబడుతుంది. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, దరఖాస్తులను జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు స్వీకరిస్తారు.ఓటర్లు ఫామ్-6, ఫామ్-6ఎ, ఫామ్-7,ఫామ్-8లను ఓటర్స్ డాట్ ఈ సి ఐ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా లేదా సంబంధిత ఈఆర్‌వో, ఏఈఆర్‌వో, బీఎల్‌వోల ద్వారా సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రజలను కోరారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13ఎ/3, గొదవర్తి ఫైట్స్ (క్రింది అంతస్తు), వినుకొండ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522601. ఫోన్: 8925952969, E-Mail: iob2969@iob.in

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది:09.04.2026న** జారీ చేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది. 09.04.2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.13,26,421.74 పై** (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై ఒక రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + కాంట్రాక్టువల్ రేట్ ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు: శ్రీ/మెస్సర్స్ సయ్యద్ ఫ్రూట్స్ కంపెనీ, ప్రొప్రయిటర్: నూర్ బాషా సైదు బాబు,** 7-2-78, గలీబ్ కాంప్లెక్స్ మార్కెట్ వీధి, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601 (ఇప్పటి నుండి "ఋణగ్రహీతలు" గా పిలువబడుదురు) వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతంకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.24-07-2026న స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి జామీనుదారులకి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను/తనఖాదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా డిమాండ్ నోటీసులో తెలిపిన తేది నాటికీ చెల్లించవలసిన బకాయి మొత్తం**తేది. 09.04.2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.13,26,421.74 పై** (అక్షరాల పదమూడు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై ఒక రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండు నోటీసు జారీ చేసిన తర్వాత ఏవైనా జమలు ఉన్నచో తగ్గించబడును. స్వాధీనం చేసుకొన్న తేది నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.13,54,471.15 పై.** (అక్షరాల పదమూడు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయల పదిహేను పైసలు మాత్రమే) + చెల్లింపు చేయు తేది వరకు కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా-522601, నరసరావుపేట, సింధు విద్యాలయం దగ్గర, పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం.4, ప్రస్తుత వార్డు నెం.26, పాత సర్వే డి.నెం.3551ఎ, నరసరావుపేట టి.ఎస్.నెం.1195, తీసివేసిన డోర్ నెం.5-9-48, బ్లాకు నెం.116, అసెస్‌మెంట్ నెం.1291తో గల నివాస స్థలం శ్రీ నూర్ బాషా సయ్యద్ బాబు గారి పేరున కలదు. **ఆస్తికి హద్దులు: తూర్పు :** షేక్ చిన్న సిద్దయ్య గారి ఆస్తి, **దక్షిణం :** యలమండల మహాలక్ష్మి గారి ఆస్తి, **పడమర :** ఈ ఆస్తికి మరియు యలమండల సుబ్బారావు గారి ఆస్తి మధ్య గల ఉమ్మడి గోడ, **ఉత్తరం :**మున్సిపల్ గల్లీ బజార్. **ఈ నాలుగు హద్దులు మధ్య 43.15 చ॥గ॥లకు సమానమైన 36.24 చ॥మీ॥ల స్థలం.**

తేది : 24-07-2026 **అధీకృత అధికారి**
ప్రదేశం: నరసరావుపేట **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

యూకో బ్యాంక్ గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి(0223), 9/1, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్ : 9230500223. E-mail: guntur@ucobank.co.in

స్థిరాస్తి కోసం ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం 2002కి అనుగుణంగా)

బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేశారు మరియు ఆ తర్వాత SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బ్యాంకుకు **తనఖాపెట్టిన ఆస్తులను** SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద **స్వాధీనం చేసుకున్నారు.** అధీకృత అధికారి హోదాలో **దిగువ** సంతకందారు **"ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఏలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన ఇ-వేలం **ద్వారా ప్రజలకు దిగువ తెలిపిన ఆస్తులను** విక్రయించేందుకు మరియు దిగువ తెలిపిన స్థిరాస్తుల కొనుగోలు కోసం కాగోరు కొనుగోలు దారుల నుండి బిడ్లు కోరాలని నిర్ణయించారు.

ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ జ్యోతి కాటన్ ట్రేడర్స్, యజమాని : శ్రీ నూకల సుబ్బారావు, కేరాఫ్ : యుగమేశ్వర కాటన్ జిన్నింగ్‌మిల్, యస్.యస్.నెం.425, బైపాస్ రోడ్డు దగ్గర, మహాలక్ష్మీపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522001, యజమాని మరియు తనఖాదారు : శ్రీ నూకల సుబ్బారావు, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, చిగురుపాటి ఎలైట్, విజయపురి కాలనీ, 2వ లైను, జెకెసి కాలేజి రోడ్డు, కెకెఆర్ గౌతం స్కూల్ దగ్గర, గుంటూరు-522006, హామీదారులు : 1) శ్రీమతి నూకల భాగ్యలక్ష్మి, భర్త : వెంకటరావు, డి.నెం.16-19-35, త్రిపురమల్లు వారివీధి, పాతగుంటూరు-522001, **2) శ్రీమతి నూకల పద్మసురేఖ, భర్త : యన్. సుబ్బారావు,** డి.నెం.16-19-35, త్రిపురమల్లు వారివీధి, పాతగుంటూరు-522001, **3) శ్రీ నూకల మురహరిరావు, తండ్రి : ఆదిశేషయ్య,** డి.నెం.6-106, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా.పిన్:522019, **హామీదారు మరియు తనఖాదారు : శ్రీ కూనిశెట్టి మధుసూదనరావు, తండ్రి : రామాంజనేయులు,** డి.నెం.8-1, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా.పిన్:522019.

బకాయి మొత్తం : ది.30-06-2019 నాటికి రూ.3,67,04,157.29 పై॥ (అక్షరాల మూడు కోట్ల అరవైఏడు లక్షల నాలుగు వేల నూటయాభైఏడు రూపాయలు మరియు పైసలు ఇరవైతొమ్మిది మాత్రము) (ది.30-06-2019 నుండి వడ్డీ) ప్లస్ తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, డిమాండ్ నోటీసు తేది: 06-07-2019 మరియు స్వాధీనత తేది: 09-09-2019.

ఆస్తి వివరణ : ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని గోరంట్ల గ్రామము నందు నూకల సుబ్బారావు పేరున గల డి.నెం.299/బి లో ఫ్లాట్ నెం.31కి చెందిన 198 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : డి.నెం.298 కి చెందిన భూమి : 56 అ॥; **దక్షిణం :** ఫ్లాట్ నెం.32 స్థలము : 31 అ॥; **పడమర :** ఫ్లాట్ నెం.30 స్థలము : 56-31 అ॥; **ఉత్తరం :** 16-9 అ॥ల వెడల్పుగల రోడ్డు : 32-6 అ॥. **ఈ హద్దుల మధ్యగల 198 చ॥గ॥లు లేదా 165-54 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.**

రిజర్వు ధర : రూ.24,95,000/- (అక్షరాల ఇరవైనాలుగు లక్షల తొంభైఐదు వేల రూపాయలు మాత్రమే),
బయానా : రూ.2,49,500/- (అక్షరాల రెండు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని ఏటుకూరు గ్రామము నందు నూకల సుబ్బారావు పేరున గల డి.నెం.309/సి లో ఫ్లాట్ నెం.19కి చెందిన 180.19 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 25 అ॥ల వెడల్పుగల రోడ్డు : 55-11 అ॥; **దక్షిణం :** 20 అ॥ల వెడల్పుగల రోడ్డు : 29 అ॥; **పడమర :** ఫ్లాట్ నెం.20 స్థలము : 55-11 అ॥; **ఉత్తరం :** ఫ్లాట్ నెం.4 స్థలము : 29 అ॥. **ఈ హద్దుల మధ్యగల 180.19 చ॥గ॥లు లేదా 150-65 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.**

రిజర్వు ధర : రూ.19,46,000/- (అక్షరాల పందొమ్మిది లక్షల నలభైఆరు వేల రూపాయలు మాత్రమే),
బయానా : రూ.1,94,600/- (అక్షరాల ఒక్క లక్షా తొంభైనాలుగు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.3 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌డిస్ట్రిక్ట్, పూర్వము ఏటుకూరు గ్రామపంచాయితీ, ప్రస్తుతం గుంటూరు కొత్త మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని ఏటుకూరు గ్రామము నందు నూకల సుబ్బారావు పేరున గల డి.నెం.270 లోని యు॥6-18 సెంట్ల విస్తీర్ణములో ఫ్లాట్ నెంబర్లు 15,16,17 లకు చెందిన 580 చ॥గ॥ల విస్తీర్ణములో 233.3/9 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రంగిశెట్టి శ్రీదేవికి చెందిన ఆస్తి : 60 అ॥; **దక్షిణం :** 25 అ॥ల వెడల్పుగల రోడ్డు : 35 అ॥; **పడమర :** బాపట్ల నగేష్‌కు చెందిన ఆస్తి : 60 అ॥; **ఉత్తరం :** 25 అ॥ల వెడల్పుగల రోడ్డు: 35 అ॥. **ఈ హద్దుల మధ్యగల 233.3/9 చ॥గ॥లు లేదా 195-09 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.**

రిజర్వు ధర : రూ.21,00,000/- (అక్షరాల ఇరవైఒక్క లక్షల రూపాయలు మాత్రమే),
బయానా : రూ.2,10,000/- (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.4 : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్‌డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడు గ్రామము నందు కూనిశెట్టి మధుసూదనరావు పేరున గల డి.నెం.819 లోని యు॥1.24 సెంట్ల విస్తీర్ణములో ఫ్లాట్ నెం.1కి చెందిన 960 చ॥గ॥ల విస్తీర్ణముగలస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : పాత మద్రాసు రోడ్డు: 62-03 అ॥; **దక్షిణం :** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు : 134 అ॥; **పడమర :** బొంతగార్ల ప్రసాద్ యొక్క భూమి : 66-09 అ॥.; **ఉత్తరం :** కందకం : 134 అ॥. **ఈ హద్దుల మధ్యగల 960 చ॥గ॥లు లేదా 802.65 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.**

రిజర్వు ధర : రూ.95,04,000/- (అక్షరాల తొంభైఐదు లక్షల నాలుగు వేల రూపాయలు మాత్రమే),
బయానా : రూ.9,50,400/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.5 : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్‌డిస్ట్రిక్ట్, కొండెపాడు గ్రామము నందు నూకల సుబ్బారావు పేరున గల డి.నెం.84/1 లోని యు॥1.02 సెంట్లు లేదా 4937 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : బోదె కాలువ; **దక్షిణం :** సరిహద్దు లేదు; **పడమర :** యస్‌సి కాలనీ రోడ్డు; **ఉత్తరం :** కొండెపాడు వేణుగోపాలస్వామి గుడికి చెందిన భూమి. **ఈ హద్దుల మధ్యగల యు॥1.02 సెంట్లు లేదా 4937 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము ఆస్తి.**

రిజర్వు ధర : రూ.79,97,000/- (అక్షరాల డెబ్బైతొమ్మిది లక్షల తొంభైఏడు వేల రూపాయలు మాత్రమే),
బయానా : రూ.7,99,700/- (అక్షరాల ఏడు లక్షల తొంభైతొమ్మిది వేల ఏడు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం మరియు సమయం: 14-08-2026 (శుక్రవారం) మ॥11.00 గం.ల నుండి సా॥5.00 గం.ల మధ్య, ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో.

విక్రయ నియమనిబంధనల కొరకు దయచేసి బ్యాంక్ వెబ్‌సైట్/ వెబ్ పోర్టల్ **https://baanknet.com** లను దర్శించగలరు. మరియు ఆసక్తి గల బిడ్డర్లు గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి, 9/1, అరండల్‌పేట, గుంటూరు-522002 ఆఫీస్ పనివేళలలో ముందస్తు అనుమతితో సంప్రదించగలరు. ఫోన్ నెంబరు : **9230500223,** ఇ-మెయిల్ :**guntur@ucobank.co.in** సంప్రదించగలరు.

తేది : 23-07-2026, స్థలం : గుంటూరు **సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, గుంటూరు మిడ్ కార్పొరేట్ బ్రాంచి, గుంటూరు.**